# బాబు అరెస్టుపై ఇంటింటికి టీడీపీ

## 12వ వార్డులో పర్యటించిన అర్బన్ టీడీపీ శ్రేణులు

**అనంతపురం ప్రతినిధి, అక్టోబర్ 10, (ప్రభన్యూస్)**దేశం గర్వించే నేత చంద్రబాబును జైల్లో పెట్టాలనే కక్ష తప్ప ఆయన అరెస్టుకు సరైన కారణాలు ఆధారాలు లేవని అర్బన్ టిడిపి శ్రేణులు పేర్కొన్నారు. బుధవారం చంద్రబాబు అక్రమ అరెస్టుపై 12 వ వార్డు సున్నం గేర్ లో ఇంటింటికి చంద్రబాబు అక్రమ అరెస్టు అంశాన్ని కరపత్రాలు అందించి వివరించారు ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ స్కిల్ డెవలప్మెంట్ అక్రమాలు అంటూ రెండేళ్లు విచారణ చేసిన సిఐడి ఒక్క రూపాయి కూడా దారి మళ్లించినట్లు నిరూపించలేదని, 2013లో గుజరాత్ ప్రభుత్వంతో సహా ఏడు రాష్ట్రాలు సిమెన్స్, డిజైన్ టెక్ తో కలిసి స్కిల్ డెవలప్మెంట్ ప్రాజెక్టు చేపట్టాయని, గుజరాత్ వెళ్లి దాన్ని అధ్యయనం చేసిన ఐఏఎస్ అధికారి ప్రేమచంద్రారెడ్డి సిఫార్సులను మరో ఐఏఎస్ అధికారి కల్లాం రెడ్డి ప్రతిపాదించగా దాన్ని రాష్ట్ర కేబినెట్ శాసనసభ ఆమోదించాయని, కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టూల్ డిజైన్ స్కిల్ డెవలప్మెంట్ సేవలు పరికరాల విలువను మదింపు చేసి సర్టిఫికెట్ ఇచ్చిందన్నారు. దాని ప్రకారం నాటి ప్రభుత్వం నిధులు విడుదల జరిగిందన్నారు. లక్ష కోట్ల అవినీతితో ఉమ్మడి రాష్ట్రాన్ని దోచేసి 16 నెలలు జైల్లో ఉన్న వ్యక్తి జగన్ రెడ్డి, అవినీతి బురదలో నిండా మునిగిన ముఖ్యమంత్రి ఆ బురదను అందరికీ అంటించేందుకు పన్నిన కుట్టలో భాగమే ఈ స్కిల్ డెవలప్మెంట్ కేసన్నారు. తాను జైల్లో ఉన్నారని చంద్రబాబును కూడా ఒక్కరోజైనా జైల్లో పెట్టాలనే లక్ష్యంతో చంద్రబాబును కస్టడీ కి పంపారని పేర్కొన్నారు. కార్యక్రమంలో,మారుతి కుమార్ గౌడ్,తలారి ఆదినారాయణ, సరిపూటీ రమణ, నారాయణ స్వామి యాదవ్, రంగాచారి, వంక దారి వెంకట కృష్ణ,మార్కెట్ మహేష్, వన్నూర్, సుధాకర్ యాదవ్, పోతుల లక్ష్మీనరసింహులు, బంగి నాగ,పావురాల శేఖర్, వన్నూర్, టైలర్ సీనా, రాప్తాడు రంగా,శివ, కనుమ చౌడయ్య, ఆటో శంకర్, ముబారక్, తెలుగు మహిళలు విజయశ్రీ రెడ్డి, సరళ, జానకి, సంగా తేజస్విని, శరీనా, సుజాత, కృష్ణవేణి, మేడా మణెమ్మ, పద్మావతి, దేవి, సరోజమ్మ, తదితరులు పాల్గొన్నారు.


12వ వార్డులో పర్యటిస్తున్న టీడీపీ నాయకులు

## శాంతి భద్రతల సంరక్షణే ప్రధానం : డీఐజీ అమ్మిరెడ్డి


సిబ్బందికి సూచనలిస్తున్న డీఐజీ అమ్మిరెడ్డి

**అనంతపురం క్రైమ్, అక్టోబర్ 11 (ప్రభ న్యూస్)** శాంతిభద్రతల సంరక్షణ ప్రాధాన్యమని అనంతపురం రేంజ్ డీఐజీ అమ్మిరెడ్డి అన్నారు. బుధవారం విజబుల్ పోలీస్ లో భాగంగా పామిడి పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. సర్కిల్ పరిధిలో నేరాల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలను సిబ్బందికి వివరించారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ ద్వారా ప్రజలకు మరింత చేరువై అత్యుత్తమ సేవలు అందించాలన్నారు. పోలీస్ సిబ్బందితో కలిసి ఎద్దులపల్లి సర్కిల్ ప్రాంతాల్లో పర్యటించారు. వాహన చోదకులతో మాట్లాడుతూ.. హెల్మెట్ సీట్ బెల్ట్ యొక్క ప్రాధాన్యతను వివరించారు. పోలీసులు స్థానికంగా సాయంత్రం సమయంలో రోడ్లపై ఉండాలని ఓవైపు నేరాలు మరోవైపు రోడ్డు ప్రమాదాల నియంత్రణకు కృషి చేయాలని సూచించారు.


### డిమాండ్ నోటీస్

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 (సదరు రూల్స్) యొక్క రూల్ 3 (1)తో చదువుకొనే సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ అఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ అఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టం) యొక్క సెక్షన్ 13(2) క్రింద. సదరు రూల్స్ యొక్క రూల్ 3తో చదువుకొనే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద **ఐఐఎఫ్ఎల్ హోం ఫైనాన్స్ లిమిటెడ్ (ఐఐఎఫ్ఎల్ హెచ్ఎఫ్ఎల్) (ఇంతకు ముందు ఇండియా ఇన్ఫోలైన్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పిలువబడేది)** యొక్క **అధీకృత అధికారి** డిమాండ్ నోటీసులు జారీ చేసి వారికి జారీచేయబడిన సంబంధిత డిమాండ్ నోటీస్(ల)లో సూచించిన మొత్తాన్ని తిరిగి చెల్లించవలసినదిగా రుణగ్రహీత(ల)ను కోరినారు. పై దానితో సంబంధించి ఈ నోటీసు ప్రచురించిన తేదీ నుండి 60 రోజుల లోపల చెల్లించు తేదీ వరకు డిమాండ్ నోటీస్ యొక్క తేది (ల) నుండి తదుపరి వడ్డీతో కలిపి ఈ దిగువ సూచించిన మొత్తాలను తిరిగి చెల్లించవలసినదిగా రుణగ్రహీత (ల)కు తిరిగి ఒకసారి ఇందుమూలంగా తెలియజేయడమైనది. రుణగ్రహీత(ల) యొక్క వివరాలు, డిమాండ్ నోటీస్ తేదీ నాటికి బకాయి మొత్తం మరియు రుణ మొత్తం యొక్క తిరిగి చెల్లింపు కొరకు ఆఫర్ చేసిన హామీ ఈ దిగువ వివరించబడినది.

| రుణగ్రహీత(ల)/ గ్యారంటార్(ల) పేరు | డిమాండ్ నోటీస్ తేది మరియు మొత్తం | హామీ గల ఆస్తి యొక్క వివరం (స్థిరాస్తి) |
|---|---|---|
| శ్రీ ఎస్.సలీం, శ్రీమతి ఎస్.ముంతాజ్ , శ్రీమతి షేక్‌ఫాతిమా, సలీం గ్రానైట్ కాంట్రాక్టర్ (ప్రాస్పెక్ట్ నెం.ఐఎల్ 10307525) | 09-10-2023 & రూ. 2,60,710/- (రెండు లక్షల అరవై వేల ఏడు వందల పది రూపాయలు మాత్రమే) | దిగువ ఆస్తి యావత్తూ: ప్లాట్ నెం.90, సర్వే నెం.574-2, కూడేరు, అనంతపురం, కూడేరు చెక్‌పోస్టు దగ్గర, అనంతపురం, ఆంధ్రప్రదేశ్ 515711 ఏరియా విస్తీర్ణం (చ.అ.లలో)ఆస్తిరకం : భూమి.ఏరియా, కార్పెట్ .ఏరియా, నిర్మిత .ఏరియా ఆస్తి ఏరియా : 653.00, 310.00, 350.00 సరిహద్దులు : ఉత్తరం : ప్లాట్ నెం.89, దక్షిణం : ప్లాట్ నెం.91, తూర్పు : ప్లాట్ నెం.101, పడమర : రోడ్డు. |

పైన తెల్పిన విధంగా ఐఐఎఫ్ఎల్ హెచ్ఎఫ్ఎల్ నకు సదరు రుణగ్రహీతలు చెల్లించడంలో ఒకవేళ విఫలమైనయెడల రుణగ్రహీతల యొక్క పూర్తి స్థాయి, ఖర్చులు మరియు పరిణామాల వద్ద సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) మరియు వర్తించు రూల్స్ క్రింద పైన తెల్పిన హామీగల ఆస్తులపై ఐఐఎఫ్ఎల్ హెచ్ఎఫ్ఎల్ తగు చర్యలు తీసుకొనును, తదుపరి వివరాల కొరకు **శాఖ కార్యాలయం: 15-570-34-1, 1వ అంతస్తు, పల్లవి టవర్స్, కెనరా బ్యాంక్ ఎదుట, అనంతపూర్- 515001, ఆంధ్రప్రదేశ్,** ఇండియా వద్ద అధీకృత అధికారిని / లేదా **కార్పొరేట్ కార్యాలయం: ఐఐఎఫ్ఎల్ టవర్,** ప్లాట్ నెం.98, ఉద్యోగ్ విహార్, ఫేజ్-IV, గుర్‌గావ్, హర్యానా వారిని సంప్రదించగలరు.

ప్రదేశం : అనంతపూర్ తేది: 12-10-2023 సం/- అధీకృత అధికారి, ఐఐఎఫ్ఎల్ హోం ఫైనాన్స్ లిమిటెడ్ కొరకు


# దిశ యాప్‌తో మహిళలకు భద్రత : దిశ డీఎస్పీ ఆంథోనప్ప


విద్యార్థులకు సూచనలిస్తున్న డిశా డీఎస్పీ

**అనంతపురం క్రైమ్, అక్టోబర్ 11 (ప్రభ న్యూస్)**ఆపద సమయాలలో దిశ యాప్ ద్వారా మహిళలు రక్షణ పొందవచ్చని అనంతపురం దిశ డీఎస్పీ ఎం.ఆంథోనప్ప అభిప్రాయపడ్డారు. జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాల మేరకు అనంతపురం మండలం కురుగుంట డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి పలు చట్టాల గురించి తెలియజేశారు. దిశ యాప్ డౌన్లోడ్, రిజిస్ట్రేషన్, ఫోక్సో చట్టం, లైంగిక దాడులు, సైబర్ నేరాలు, 1098, బాల్య వివాహాలు- అనర్థాలు, రోడ్డు భద్రతా నిబంధనల పాటించడంలో భాగంగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధారణ, తదితర అంశాలపై అవగాహన చేశారు. డీఎస్పీతో పాటు, అనంతపురం 3 వ పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ధరణి కిషోర్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ అస్వార్థ, హెడ్ కానిస్టేబుల్ భాస్కర్ మహిళా కానిస్టేబుల్ ప్రభావతి, దిశ క్లస్టర్ రజియా సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

# మన పాలు... ప్రైవేటు డెయిరీ పాలు

**అనంతపురం, ప్రభ న్యూస్ బ్యూరో** ఆంధ్రప్రదేశ్‌లో అమూల్ పాల వెల్లువ కార్యక్రమం మొదలయ్యి రెండు సంవత్సరాలు గడుస్తున్నా అనంతపురం జిల్లాలో పాలు లేక దరిద్రం తాండవిస్తోంది. మహిళా పాడి రైతులసంక్షేమం కోసం అమూల్ ద్వారా పాలసేకరణ, ప్రతి లీటర్ పాలపై ఐదు నుంచి ఏడు రూపాయలు అదనంగా చెల్లించి తీసుకుంటామన్న పథకం జిల్లాలో ఎక్కడా కనపడ్డం లేదు. పాలసేకరణకోసం ఏఎంసియు, బిఎంసియులనిర్మాణం జరగలేదు. నాడు దుర్భిక్ష పరిస్థితులు వర్షాధారం పైనే సాగు చేస్తున్న వ్యవసాయానికి గిట్టుబాటు కాని రోజుల్లోనే పాల సేకరణలో రాష్ట్రంలో నాలుగో స్థానంలో నిలిచింది. పాడి ఉత్పత్తి, పాల సేకరణలో గుత్తి, గుంతకల్లు, పామిడి, గార్లదిన్నె, బుక్కరాయసముద్రం, నార్పల, శింగనమల మండలాలు తలమానికంగా ఉండేవి. రోజుకు పది వేల లీటర్ల పాల సేకరణ జరిగేది. ప్రస్తుతం ప్రభుత్వం నుండి పాడి రైతులకు ఆశించినంత ప్రోత్సాహకాలు లేవు. జిల్లాలో హార్టికల్చర్ రైతులకు పేడ ఎరువు దొరకకప్రక్కనున్న నంద్యాల జిల్లా నుంచి ట్రక్కుల ద్వారా అధిక ధరకు తెప్పించుకుంటున్నారు. ఒకప్పుడు కొత్తపేట, పెద్దవడుగూరు, క్రిష్టిపాడు, రాయల్ చెరువు, పెద్దొడ్డి, నాగసముద్రం లో ఎక్కువగా పశు వుల పేడ దొరికేది. డెయిరీల పోటీని తట్టుకోలేక గణనీయంగా పాల ఉత్పత్తి దారుల తప్పుకుంటున్నారు. రవాణా భారంగా ఉండటంతో పాల సేకరణకు రైతులు విముఖత చూపుతున్నారు. ప్రభుత్వరంగ సంస్థ విజయ డెయిరీలో పాలు పోసే రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా వడ్డీ లేని రుణాలు, ప్రోత్సాహకాలు ఇచ్చి భరోసా కల్పించాలి.

**ప్రోత్సాహకాలు కుదేలైన పాడి పరిశ్రమ.**

పాలశీతలీకరణ కేంద్రానికి అనుబంధంగా రెండు బల్క్‌మిల్క్ కూలింగ్ (బీఎంసీ) కేంద్రాలు మూతపడ్డాయి. పాడి పశువులను నమ్ముకున్న రైతులకు ప్రభుత్వం అండగా నిలిస్తే పాడి పరిశ్రమ బ్రతుకుతుంది. అయితే కరోనా మహమ్మారితో నగరాల్లో పెద్దపెద్ద హోటళ్లు, వసతి గృహాలు మూతపడిన ప్రభావం పాడి రంగంపై పడడంతో రెండేళ్ల క్రితం రోజుకు 20 వేల లీటర్ల పాల ఉత్పత్తి నుంచి 8,500 లీటర్లకు తగ్గింది. పాలలో ఉండే కొవ్వు(వె) శాతాన్ని బట్టి ధర నిర్ణయిస్తారు. జిల్లాలో గాయిత్రి, హెరిటేజ్, జెర్సీ, తిరుమల, మదర్, హాట్సాన్ , శ్రీ చక్ర వంటి ప్రైవేట్ డెయిరీలు రోజుకు 20 నుంచి 30వేల లీటర్ల వరకు పాలను సేకరిస్తున్నాయి. పాడి రైతులకు ఐడీబీఐ, ఐసీఐసీఐ బ్యాంకుల సహకారంతో రుణాలు ఇప్పించి, ప్రైవేట్ డైయిరీల పోటీ తట్టుకునేందుకు జిల్లా, మండల కేంద్రాలలో పాల ఉత్పత్తుల ఔట్‌లెట్ అమ్మకం కేంద్రాలను ప్రారంభించాలి. తక్షణమే ప్రతి మండలంలో ఇరవై యూనిట్లు యుద్ధ ప్రాతిపదికన పాడి రైతులకు రుణాలు ఇచ్చి పాడి పరిశ్రమ బతికించుకునే ప్రయత్నం చేయాలి, లేకపోతే కల్తీ నాసిరకం పాలతో జబ్బులు కొని తెచ్చుకోవాల్సిందే.


### కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్

kotak®

నమోదిత కార్యాలయం: 27, బికెసి సి27, జి బ్లాక్, బాంద్రా కాంప్లెక్స్, బాంద్రా(ఇ), ముంబాయి-400051.
శాఖ కార్యాలయం: నెం.29-4-19, కోదండరామిరెడ్డి వీధి,
రహమాన్ పార్క్ ఎదుట, గవర్నర్‌పేట, విజయవాడ -520002

అనుబంధం-IV-A (రూల్ 8 (6) కు నిబంధన చూడండి)

**స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్స్ 6 (2) & 8 (6) కు నిబంధనలతో చదవబడే సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ అఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం-కం-అమ్మకం ప్రకటన.

యావన్మంది ప్రజలు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత (లు) మరియు గ్యారంటారు (లు) కు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా హామీగల రుణదాతకు తనఖా ఉంచిన / ఛార్జ్ చేయబడిన దిగువ పేర్కొనబడిన స్థిరాస్తులు / ఆస్తిని **కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్ (హామీగల రుణదాత / కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్)** యొక్క అధీకృత అధికారిచే **లాంఛనప్రాయంగా / భౌతికంగా స్వాధీనం చేసుకోబడినందున 1) మెస్సర్స్ కామధేను ఔట్‌సోర్సింగ్ ప్రైవేట్ లిమిటెడ్,** ప్రాతినిధ్యం వహిస్తున్న దీని డైరెక్టర్, **శ్రీమతి కె.నర్మద** నెం.5-70 (పాత నెం.5-137సి) భైరవనగర్, ఆర్‌టిఓ ఆఫీస్ దగ్గర, అనంతపురం 515002 వద్ద తన నమోదిత కార్యాలయం కలిగినది. **వద్దకూడా : మెస్సర్స్ కామధేను ఔట్‌సోర్సింగ్ ప్రైవేట్ లిమిటెడ్,** ప్రాతినిధ్యం వహిస్తున్న దీని డైరెక్టర్, **శ్రీమతి కె.నర్మద** ప్రసన్నాయపల్లి రైల్వే స్టేషన్ రోడ్డు, కామధేను బిల్డింగ్ నెం.12-4-938-17, ఇండోర్‌స్టేడియం ప్రక్కన ఆదర్శనగర్, అనంతపురం 515001 మరియు గ్యారంటార్లు **2) శ్రీమతి కొప్పుల నర్మద భర్త కె.లింగారెడ్డి** డి.నెం.12-4-298, ఓబులదేవనగర్, అనంతపురం -515001. **వద్దకూడా : శ్రీమతి కొప్పుల నర్మద భర్త కె.లింగారెడ్డి** నెం.12-4-938-17, ఇండోర్‌స్టేడియం ప్రక్కన ఆదర్శనగర్, అనంతపురం 515001 **3) కె.లింగారెడ్డి తండ్రి కె.సంశ్రీరెడ్డి** డి.నెం.12-4-298, ఓబులదేవనగర్, అనంతపురం -515001. **వద్దకూడా : కె.లింగారెడ్డి తండ్రి కె. సంశ్రీ రెడ్డి** నెం.12-4-938-17, ఇండోర్‌స్టేడియం ప్రక్కన ఆదర్శనగర్, అనంతపురం 515001 మరియు దీని డైరెక్టర్లు **4) శ్రీ భూమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి తండ్రి వి.గోపాల్ రెడ్డి** డి.నెం.12-4-298, ఓబులదేవనగర్, అనంతపురం -515001. **5) శ్రీ గౌరన్న ధనుంజయ తండ్రి జి.గౌరన్న** డి.నెం.18/826, నీరుగంటివీధి, ఎస్‌వి సినీమ్యాక్స్, అనంతపురం -515001 **6) శ్రీ బత్యాల లక్ష్మీనర్సింహమూర్తి తండ్రి బత్యాల రామప్ప** నెం.5-5బి, భైరవనగర్ కాలనీ, ఆర్‌టిఓ ఆఫీసు దగ్గర, అనంతపురం -515002 మరియు **7) శ్రీ వెన్నపూసల చెన్నారెడ్డి తండ్రి వెన్నపూసల సుంకిరెడ్డి** డి.నెం.11-2-286, నాయక్‌నగర్, అనంతపురం -515001 వారి నుండి హామీగల రుణదాతకు బాకీ ఉన్న మరియు చెల్లించవలసిన **రూ.4,36,30,563.33 (నాలుగు కోట్ల ముప్పై ఆరు లక్షల ముప్పై వేల ఐదు వందల అరవై మూడు రూపాయలు మరియు ముప్పై మూడు పైసలు మాత్రమే** ) 06 జులై, 2023 నాటికి, తోపాటు హామీగల రుణదాతకు కాంట్రాక్చువల్ రేటుతో వడ్డీకి అదనంగా ఖర్చులు మరియు ఛార్జీలు, మొదలగు బ్యాంకు బకాయిలు రాబట్టుట కొరకు **03.11.2023న "ఎక్కడ ఉన్నది అక్కడ అలాగే", "ఉన్నది ఉన్నట్లుగానే"** మరియు **"అక్కడ ఏది ఉంటే అలాగే"** ప్రాతిపదికన విక్రయించబడును.

**తెలిసిన రుణభారాలు మరియు అమ్మకం యొక్క కొన్ని నిబంధనలతో స్థిరాస్తులు / ఆస్తి యొక్క సంక్షిప్త వివరణ:-**

| రుణ ఖాతా నెం. | రుణగ్రహీత / సహ రుణగ్రహీత (లు) / గ్యారంటారు (లు) యొక్క పేరు | డిమాండ్ నోటీసు మొత్తం మరియు తేది | రిజర్వు ధర (ఆర్‌పి) | ఇఎండి (ఆర్‌పి యొక్క 10%) మరియు చివరి తేది | తనిఖీ తేదీ & సమయం | వేలం తేదీ & సమయం | చెల్లించవలసిన మొత్తం | ఏవేని తెలిసిన రుణభారాలు ఉంటే |
|---|---|---|---|---|---|---|---|---|
| 0112787196 & 7813CL 0100000018 (CRN 201788054) | 1. మెస్సర్స్ కామధేను ఔట్‌సోర్సింగ్ ప్రైవేట్ లిమిటెడ్,<br>2) శ్రీ కె.లింగారెడ్డి,<br>3)శ్రీమతి కొప్పుల నర్మద,<br>4) శ్రీ భూమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి,<br>5)శ్రీ గౌరన్న ధనుంజయ,<br>6) శ్రీ బత్యాల లక్ష్మీనర్సింహమూర్తి,<br>7) శ్రీ వెన్నపూసల చెన్నారెడ్డి | రూ. 2,94,61,991.08 పైసలు (రెండు కోట్ల తొంభై నాలుగు లక్షల అరవై ఒక వేల తొమ్మిది వందల తొంభై ఒక రూపాయలు మరియు ఎనిమిది పైసలు మాత్రమే) 12.08.2021 నాటికి బకాయి | ఐటెం-1 కొరకు ఆర్‌పి మొత్తం : రూ.1,95,06,955/- (ఒక కోటి తొంభై ఐదు లక్షల ఆరు వేల తొమ్మిది వందల యాభై ఐదు రూపాయలు మాత్రమే)<br>ఐటెం-2కొరకు ఆర్‌పి మొత్తం : రూ.52,88,976/- (యాభై రెండు లక్షల ఎనభై ఎనిమిది వేల తొమ్మిది వందల డెబ్బై ఆరు రూపాయలు మాత్రమే) | ఐటెం -1 ఇఎండి మొత్తం రూ. 19,50,695.00 (పంతొమ్మిది లక్షల యాభై వేల ఆరు వందల తొంభై ఐదు రూపాయలు మాత్రమే)<br>ఐటెం -2 ఇఎండి మొత్తం రూ. 5,28,897.06 (ఐదు లక్షల ఇరవై ఎనిమిది వేల ఎనిమిది వందల తొంభై ఏడు రూపాయలు మరియు ఆరు పైసలు మాత్రమే)<br>బిడ్ సమర్పించుటకు చివరి తేది మరియు సమయం : 02.11.2023న సా॥4.00గం॥ల వరకు | 18.10.2023 & 19.10.2023 న ఉ.11.00 గం.ల నుండి మ.3.00 గం.ల వరకు | 03.11.2023 న మ.12.00 గం.ల నుండి మ.1.00 గం.ల వరకు | రూ. 4,36,30,563.33 (నాలుగు కోట్ల ముప్పై ఆరు లక్షల ముప్పై వేల ఐదు వందల అరవై మూడు రూపాయలు మరియు ముప్పై మూడు పైసలు మాత్రమే) | లేవు |

**స్థిరాస్తులు/ఆస్తి యొక్క వివరాలు:**

**తనఖా ఆస్తులు : ఐటెం నెం.1 : (సబ్‌రిజిస్ట్రార్, అనంతపురం వద్ద రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.687/ 2018 క్రింద)** : ఎస్.నెం.342లో ఓపెన్ ప్లాట్, 12వ వార్డు విస్తీర్ణం 966.16 చ.గ.లు, స్మాష్ బ్యాడ్మింటన్ అకాడమీ ఎదుట, ఆదర్శనగర్, అనంతపురం మున్సిపాలిటీ & జిల్లా -515001, రిజిస్ట్రేషన్ జిల్లా మరియు సబ్‌రిజిస్ట్రేషన్ జిల్లా, అనంతపురం వద్ద ఉన్న యావదాస్తి **శ్రీమతి కె.నర్మద** వారి స్వంతం. **సరిహద్దులు : ఉత్తరం** :రోడ్డు, **దక్షిణం** : 40' అడుగుల రోడ్డు, **తూర్పు** : అదే సర్వే నెం.లో కె.నర్మద యొక్క ప్లాట్ మరియు ఇతరుల భూమి, **పడమర** : ఇతరులకు **డాక్టర్ కె.శైలజానాథ్‌చే** విక్రయించబడిన ప్లాట్ ఈసరిహద్దులలో భూమి విస్తీర్ణం తూర్పు నుండి పడమరకు 93 అడుగులు లేదా 28.37 మీటర్లు, ఉత్తరం నుండి దక్షిణానికి 93.5 అడుగులు లేదా 28.52 మీటర్లు మొత్తం విస్తీర్ణం 966.16చ.గ.లు.

**ఐటెం నెం-II : (సబ్‌రిజిస్ట్రార్, అనంతపురం వద్ద రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.688/2018 క్రింద)** : ఎస్.నెం.342లో ఓపెన్ ప్లాట్, 12వ వార్డు విస్తీర్ణం 266.66 చ.గ.లు, స్మాష్ బ్యాడ్మింటన్ అకాడమీ ఎదుట, ఆదర్శనగర్, అనంతపురం మున్సిపాలిటీ & జిల్లా -515001, రిజిస్ట్రేషన్ జిల్లా మరియు సబ్‌రిజిస్ట్రేషన్ జిల్లా, అనంతపురం వద్ద ఉన్న యావదాస్తి **శ్రీమతి కె.నర్మద** వారి స్వంతం. **సరిహద్దులు :తూర్పు** : రోడ్డు, **పడమర** : అదే సర్వే నెంబర్‌లో కె.నర్మద యొక్క ప్లాట్, **ఉత్తరం** : ఇతరుల యొక్క ప్లాట్, **దక్షిణం** : 40' అడుగుల రోడ్డు, ఈ సరిహద్దులలో భూమి విస్తీర్ణం తూర్పు నుండి పడమరకు 80 అడుగులు లేదా 24.40 మీటర్లు, ఉత్తరం నుండి దక్షిణానికి 30 అడుగులు లేదా 9.15 మీటర్లు మొత్తం విస్తీర్ణం 266.66 చ.గ.లు.

బ్యాంకు యొక్క ఆమోదిత సర్వీస్ ప్రొవైడర్ **మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్** ద్వారా వారి వెబ్‌పోర్టల్ www.bankeauctions.com వద్ద ఆన్‌లైన్ వేలం నిర్వహించబడును. ఎలాంటి కారణం చూపకుండా, ఏ సమయంలోనైనా ఇ-వేలం రద్దు చేయుటకు అధీకృత అధికారికి పూర్తి విచక్షణ కలదు.

ఆన్‌లైన్ ఇ-వేలం బిడ్ ఫారం, డిక్లరేషన్ మొదలగునవి కలిగిన ఇ-వేలం అమ్మకం టెండరు డాక్యుమెంట్ యొక్క పూర్తి నియమ నిబంధనల కొరకు, దయచేసి www.bankeauctions.com & https://www.kotak.com/en/bank-auctions.html లో ఇవ్వబడిన లింక్‌ను చూడగలరు. మరియు **శ్రీ రామచంద్రన్ రాళ్ళబండి - మొబైల్ : 9515662010 & శ్రీ నాగేంద్ర -మొబైల్ : 8976898308 మరియు కరుణ్- మొబైల్ :09686812683** వారిని కూడా సంప్రదించగలరు.

తేది : 12-10-2023, ప్రదేశం :అనంతపురం సం/- అధీకృత అధికారి, కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్ కొరకు